మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 16-10-2025 | సంపుటి : 14 | సంచిక :130 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 16-10-2025 | Volume :14 | Issue:130 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ప్రతి కార్యకర్తా ఒక మోదీనే



న్యూఢిల్లీ: అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువయ్యేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారం నాడు సంభాషించారు. ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ధి చేకూరుతోందో ఇంటింటికీ వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీవికా యోజన' పథకంలో లబ్ధిదారుగా ఉన్న పూర్ణియాకు చెందిన బీజేపీ కార్యకర్త మేఘా దేవితో మోదీ మాట్లాడుతూ, మహిళా లబ్ధిదారులను కలుసుకుని

2లో




## బీసీ రిజర్వేషన్ బిల్లు

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లు హాట్ టాపిక్ గా మారింది. ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. అలానే 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశం కోర్టు మెట్లు ఎక్కింది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ పై గురువారం విచారణ జరగనుంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో రేపు సుప్రీం ధర్మాసనం విచారణ చేయనుంద. ఈ పిటిషన్ జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ఎదుట విచారణకు రానుంది. బీసీ రిజర్వేషన్లుయాభై శాతం దాటాయని చెబుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 9ని హైకోర్టు కొట్టివేసింది. దీంతో త్వరలో జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. ఇదే సమయంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ ఈ కేసును వాదించనున్నారు. ఈ కేసు రేపు విచారణకు వస్తుండటంతో..అక్కడ వచ్చే తీర్పు పైనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. గురువారం మంత్రివర్గ సమావేశం జరుగుతుండటంతో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముంది. మొత్తంగా తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు గరం గరంగా ఉంది. ఈ అంశం చివరికి ఎలా ఉంటుందో అని అందరిలో ఉత్కంఠ నెలకొంది.

## దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్.. ఎంపీ ఫైర్



నిజామాబాద్, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) జూబ్లీహిల్స్‌లో ఓట్ల చోరీ జరిగిందని కేటీఆర్ అనటం హాస్యాస్పదమని ఎంపీ అర్వింద్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దొంగ ఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో అపార్టుమెంట్‌లో 43 ఓట్లు దొంగ ఓట్లైతే, బోధన్‌లో బీఆర్ఎస్ హయాంలో 42 దొంగ పాస్‌పోర్టులు ఇచ్చిన సంగతి మరిచారా అంటూ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్, మయన్మార్ దేశస్థులకు గతంలో ఆశ్రయం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాల దందాకు తెరలేపింది కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ క్లబ్బుల్లో డ్రగ్స్ సరఫరా చేసింది కేటీఆర్ అని మండిపడ్డారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ఎంపీ విమర్శించారు. 42 శాతం అమలు ప్రాసెస్ కాంగ్రెస్ సరిగా చేయలేదన్నారు. ఈ అంశంలో బీజేపీని కార్నర్ చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతోందన్నారు. జిల్లాలో ఇటీవల సీఎం పర్యటనతో ఒరిగిందేమి లేదన్నారు. జిల్లాలో ఆర్వోబీల నిధులు వెంటనే విడుదల చేయకపోతే నిరాహార దీక్ష చేపడతానని.. దీపావళి వరకు రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇస్తున్నా అంటూ వార్నింగ్ ఇచ్చారు. ఆర్వోబీల నిధులు కేంద్రం ఇచ్చినా... రాష్ట్ర ప్రభుత్వం వాళ్ళ అవసరాలకు వాడుకుందని ఆరోపించారు. గత ప్రభుత్వం వాడుకున్న డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం రికవరీ చేయాలని.. పనుల కోసం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ తన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గద్దన్నారు. జాతీయ పసుపు బోర్డు కోసం స్థలం అడిగితే ఇవ్వడం లేదని ఎంపీ అర్వింద్ విమర్శలు గుప్పించారు.

## మాగంటి సునీతని అవమానిస్తారా..

### మంత్రులపై హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) భర్తను కోల్పోయి దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీత ని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు. ఇవాళ (బుధవారం) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ (%దీజూ%) నుంచి బీఆర్ఎస్ (%దీ=వా%)లోకి నేతలు భారీగా చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసింది అనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణ (%వశ్రీఖఅస్త్రుఖఝ%)కి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు.


**పేదల ఇళ్లు కూలగొడుతున్నారు..**

కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదు..? అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు.

## గాయని బాల సరస్వతి కన్నుమూత

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) తెలుగులో తొలి నేపథ్య గాయని బాల సరస్వతి(97) మృతి చెందారు. హైదరాబాద్‌లో ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆరేళ్ల వయసు ఉన్నప్పటినుంచే బాల సరస్వతి పాటలు పాడడం మొదలుపెట్టారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో మొత్తం 2000కి పైగా ఆమె పాటలు పాడారు.లలిత సంగీత దిగ్గజంగా పేరుందిన బాల సరస్వతి దేవి 1939లో మహానంద సినిమాతో తెలుగులో తొలి నేపథ్య గాయనిగా గుర్తింపు పొందారు. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమైన బాల సరస్వతి..

2లో



## మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కి అరుదైన గౌరవం దక్కింది. మెల్‌బోర్న్ లో ఆస్‌బయోటెక్ ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేయనున్నారు మంత్రి శ్రీధర్‌బాబు. ఆస్ట్రేలియా

2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఈ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరును బీజేపీ బుధవారం ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. ఈ రోజు అంటే బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

2లో



## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా..

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్) జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో

2లో



# ప్రతి కార్యకర్తా ఒక మోదీనే

ప్రభుత్వ పథకాలతో వారికి ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని సూచించారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ధి చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డేటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. స్థానిక మహిళా గ్రూపులను కలుసుకుని వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు.

ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు. ఉమెన్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా బిహార్‌లోని 1.2 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూర్చామని చెప్పారు. కేంద్రం, నితీష్ కుమార్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న పథకాల లబ్ధిదారుల జాబితాను తయారు చేసుకోవాలని, సంక్షేమ పథకాల సక్సెస్ స్టోరీలతో కూడిన వీడియోలను తమతమ ఏరియాల్లోని కుటుంబాలకు షేర్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటింగ్‌ను పండుగలా జరుపుకోవాలని, కమ్యూనిటీ స్ఫూర్తిని పటిష్టం చేసేందుకు బూత్ టీమ్‌లు లంచ్ షేర్ చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీ హయాంలోని ఆటవిక రాజ్యంలో ఎన్నో అకృత్యాలు జరిగాయని, అప్పటి తప్పిదాల పాలన, ప్రస్తుత అభివృద్ధి పాలనకు మధ్య తేడాను యువతకు తెలియజేసే ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 'బూత్ పటిష్టంగా ఉంటే విజయం మరింత పటిష్టంగా ఉంటుంది' అంటూ కార్యకర్తలను మోదీ ఉత్సాహపరిచారు.

# గాయని బాల సరస్వతి కన్నుమూత

'సతీ అనసూయ' సినిమాలో తొలి పాటను పాడారు. తెలుగు చిత్ర పరిశ్రమ తొలి దశలో అనేక మధుర గీతాలు ఆలపించారు. తెలుగు, తమిళ సినిమాల్లో 1930 నుంచి 1960 వరకు పాటలు పాడటంతో పాటు పలు చిత్రాల్లో ఆమె నటించి మెప్పించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ

నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకు పోతున్నారు. కానీ అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది.

ఈ ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది.

# మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం

కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచి నుంచి ఆయనకి ప్రత్యేకంగా ఆహ్వానం అందింది. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్‌బాబు కావడం గమనార్హం. అయితే, ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ ఆస్‌బయోటెక్ ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్ జరుగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన డెవలప్‌మెంట్ గురించి వివరించనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కల్పించిన అవకాశాలను తెలపనున్నారు.

# జనసేన నాయకుడు పులగం సుబ్బు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు






**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్ ):** కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీసు లో మంగళవారం జనసేన నాయకుడు పులగం సుబ్బు పుట్టినరోజు సందర్భంగా సుబ్బు గారితో కేక్ కట్ చేసి వారిని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు మరియు మిత్రులు పాల్గొన్నారు

# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా..

రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. అది కరెక్ట్ కాదు...

కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

కుట్రతో బయటకు పంపారు...

జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు.

ప్రభుత్వంపై విమర్శలు..

ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

రాజీనామాపై...

'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

యాత్ర పోస్టర్ విడుదల

జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మాగంటి సునీత విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీమంత్రి కేటీఆర్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి వర్యులు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్ లో జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలపై కేటిఆర్, హరీశ్ రావుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ ఇంచార్జ్ కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో జనగాం ఏమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, నర్సాపూర్ ఏమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎంఎల్సీలతో పాటు డివిజన్ పరిధిలోని కాలనీలు బస్తీలు బూత్ స్థాయి ఇంచార్జీలైన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం బూత్ స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, స్థానిక ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను వివరించాలని సూచించారు.



# దళిత వర్గాల అభ్యున్నతికి పాటుపడుత -దళిత రాజ్యాధికారానికి కృషి చేస్తా

## దళిత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రత్నం శైలేందర్




**హనుమకొండ అక్టోబర్ 15 నమస్తే హైదరాబాద్** దళితవర్గాల అభ్యున్నతికి పాటు పడుతూ, రాజ్యాధికారానికి కృషి చేస్తానని నూతనంగా నియామకమైన ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీఏఐడిఏసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రత్నం శైలేందర్ అన్నారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలోని పరకాలకు చెందిన తనను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిం చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రాము నియామక ఉత్తర్వులు అందజేసినట్లు చెప్పారు. నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను అన్నివేళలా సక్రమంగా నడిపిస్తూ దళిత వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ, మరి మీ రాజ్యాధికారం వైపు నడిపిస్తూ వారిని చైతన్యం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోయడ భద్రయ్య, జి సదానందం, గడ్డం రమేష్, కొల్లూరి రమేష్, మేకల దేవేందర్, భాస్కర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి, అక్టోబర్ 15 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి:**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి మాలిపురం లో మెప్మా వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఒక్క క్వింటకు 2389 రూపాయల చొప్పున ప్రతి గింజ రాష్ట్ర ప్రజా పాలన గవర్నమెంట్ కొనుగోలు చేస్తూది. వరి ధాన్యం సన్నగింజలకు క్వింటా కు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తుంది అని అన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి సహకరించాలని అన్నారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ముఖ్యమంత్రి ప్రకటించిన మద్దతు ధరను రైతులు అందరూ పొందాలని కోరారు. వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై తార్పాలిన్ కవర్ లు కప్పి ఉంచాలని తెలిపారు. వరి ధాన్యాన్ని తగినంత తేమ శాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని మెప్మా కేంద్ర నిర్వాహకులు కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు. తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇష్టానుసారం తో వరి ధాన్యాన్ని తూకం కాంటాలు వేసి ధాన్యం తాలు, తేమ ఉన్నదని రైతులకు ఇబ్బంది కలిగించవద్దని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, మండల తహసిల్దార్ హరిప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ మున్వర్ అలీ, మండల పరిషత్ ఎం పీ ఓ భీమ్ సింగ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మున్సిపాలిటీ




మాజీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్,వార్డు ఇన్చార్జి చింతకాయల సుధాకర్, వంగాల దానయ్య, జంపాల బిక్షం, గిలకత్తుల రాము గౌడ్, కేసిడి యాదవ రెడ్డి,సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కుదురుపాక రాములు, యాకన్న, మద్దూరి రవి, చింతకాయల విరసొమ్ములు, చెరకు రాములు,మెప్మా కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత గెలుపుకోసం కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కూకట్ పల్లి ఎం ఎల్ ఎ మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం జరిగిన శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్వర్గీయ మాగంటి గోపీనాథ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పేదలకు బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. ఉప ఎన్నికలో బి ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ లో బి ఆర్ ఎస్ గెలిస్తేనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించారని, కాంగ్రెస్ ఓటమితోనే వారికి కనువిప్పు కలుగుతుందని చెప్పారు. ఉప ఎన్నికలో ప్రచారం ముమ్మరంగా చేయాలని సూచించారు.

# శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాల్వకు బి.యన్ రెడ్డి పేరు పెట్టాలి




**తిరుమలగిరి, అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ కు ఫేస్ టు కాల్వకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లన్న ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు తాటిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరాంసాగర్ తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు బి.ఎన్.రెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రజాతంత్ర వాదులు కళాకారులు మేధావులు కోరుతున్నారు నల్లగొండ జిల్లా నాయకులంతా అన్ని పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో కూడా 50 సంవత్సరాలు పైబడి ఉన్నవారు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని వారంతా కోరుకుంటున్నారని తెలిపారు ప్రభుత్వం తక్షణమే ఆలోచించి ఆర్ డి ఆర్ పేరు శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువకు నామకరణం చేసినామని 24 గంటల్లో జీవ విడుదల చేస్తామని చెప్పారు దాన్ని వెంటనే వెనక్కి తీసుకొని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు బి.ఎన్.రెడ్డి గారి పేరు పెట్టాలని కొత్తగట్టు మల్లన్న ప్రభుత్వాన్ని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో కందుకూరి ప్రవీణ్ ,గర్దాస్ చంద్రనారాయణ,బందెల అబ్రహం, ఎర్ర వెంకటయ్య ,రాంపల్లి వెంకటయ్య ,కందుకూరి కాంతయ్య, కొణిదల రాములు ,దూదిమెట్లఅంజయ్య ,యామగాని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మహాత్మాజ్యోతిరావ్ పూలే గురుకుల పాఠశాల విద్యార్థి




**నాగారం నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 15)** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నాగారం మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థి రిషి వర్ధన్ ఎంపికయ్యారు అని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఎస్జిఎఫ్ఐ తరపున ఆడించిన జిల్లాస్థాయి ఆటలలో అండర్ 14 కబడ్డీ విభాగంలో ఆడి రాష్ట్రస్థాయికి రిషి వర్ధన్ అనే విద్యార్థి ఎంపికయ్యాడని తెలిపారు. రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కాబడిన విద్యార్థిని మండల విద్యాధికారి వ్రాసం ప్రభాకర్ పాఠశాల ప్రిన్సిపల్ సునీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు అభినందించారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి పోలీస్ భరోసా కార్యక్రమంలో ఎస్పీ

**తిరుమలగిరి అక్టోబర్ 15 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారము జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా తిరుమలగిరి పోలీసుల ఆధ్వర్యంలో బుధ వారం నాడుతిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని మోడల్ పాఠశాల నందు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలవేసి జిల్లా పోలీస్ శాఖ తరపున నివాళి ఘటించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆశయ సాధన తో కృషి చేస్తే మంచి విజయాలు వస్తాయని ఎక్కడ కూడా చెడు అలవాట్లకు, చెడు ప్రవర్తనకు వెళ్ళవద్దు అని కోరారు. తల్లిదండ్రులు నాటిన మొక్కలు పిల్లలు అని మహా వృక్షం లాగా ఎదిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి, సమాజసేవ చేయాలి ఇవ్వాలని కోరారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. చెట్టు చుట్టూ మొలిచే కలుపు మొక్కలను తొలగించినట్లు మన చుట్టూ ఉన్న చెడును తొలగించాలి. క్రమశిక్షణతో ఉండాలి, ఆశయాల కోసం పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేస్తే మంచి విజయాలు సాధిస్తారు, తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు వారు కష్టపడుతూ పిల్లలను చదివిస్తారు వారి కష్టాన్ని గుర్తించి చదువుకోవాలి. మంచి పుస్తకాలను ఎంచుకోవాలి, సమాజంలో సోషల్ మీడియా ప్రభావం చాలా ఉన్నది ఇంటర్నెట్ ప్రభావం ఉన్నది వీటి నుండి జ్ఞానాన్ని పొందాలి సమయాన్ని వృదా చేసుకోవద్దు అని కోరారు. ఉపాధ్యాయులు నేర్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలి, స్వీయ క్రమశిక్షణ ఉంటే భవిష్యత్తులో రానిస్తారు అన్నారు. ఇంటర్మీడియట్ విద్య భవిష్యత్తుకు పునాదిలంటిది ఇక్కడే పిల్లల భవిష్యత్తుకు బీజం పడుతుంది మంచి మార్గంలో వెళితే మంచి స్థాయికి చేరుకోవచ్చు. ప్రస్తుత సమాజంలో తాత్కాలిక ఆనందం కోసం, మత్తు కోసం డ్రగ్స్, గంజాయి లాంటివాటిని అలవాటుపడి జీవితాన్ని




నాశనం చేసుకుంటున్నారు, ఎవరైనా గంజాయి బారిన పడితే వారిని మంచి మార్గంలోకి తేవాలి దీనికోసం విద్యార్థులు యూనిఫాం లేని పోలీస్ గా ఉండాలి, సమాచారాన్ని పోలీసు డయల్ 100 కు తెలపాలి అన్నారు. సమాజంలో అత్యంత తీవ్రమైన మరో విషయం సైబర్ నేరాలు, సైబర్ మోసాలు అత్యాశకు పోయి అపరిచితులు డబ్బులు పంపించి ఆర్థికంగా నష్టపోతున్నారు. నెల మొత్తం కష్టపడి పని చేసి సంపాదించిన సొమ్మును ఒక్క ద్వారానో, ఒక బ్లూ లింక్ ద్వారానో సైబర్ మోసగాళ్ళు దోచుకుంటున్నారు. ఇలాంటి వాటిని నిర్మూలించాలి అన్నారు. సమాజంలో చిన్న చిన్న గొడవల వల్ల సమయాన్ని ఆర్థికంగా నష్టాన్ని చూస్తున్నారు ఎవ్వరూ గొడవలు పెట్టుకోవద్దు అనేది తెలియ జేయాలి నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడిని విద్యార్థులు నిజం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమం ఎస్పీ వెంట నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం – మండల విద్యాధికారి వాసం ప్రభాకర్

**నాగారం నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 15)** మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు.మండల కేంద్రంలోని ఈటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం పాఠశాలలో ఔషధ మొక్కలు నాటడం జరిగింది. పాఠశాలలో గాలి, నీరు, మట్టి కలుషితం కాకుండా చూసే బాధ్యత మాదే అని యంగ్ ఎర్త్ లీడర్స్ అన్నారు. పాఠశాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత మాదే అని, ప్లాస్టిక్ నివారించి భూమిని కాపాడుకుంటామని, నీటిని కలుషితం కాకుండా చూస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణవేణి, శోభారాణి, మధుబాబు, వెంకన్న, వీణ, శంకర్,ఉమాదేవి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, కత్తి కోటయ్యలు తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** భారత దేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హొటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు, పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్, కరీమ్, నజీర్, షౌకత్ అలీ మున్నా, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, గౌస్, యాజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ





**నాగారం నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 15)** భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా. అబ్దుల్ కలామ్ జయంతిని పురస్కరించుకుని బుధవారం పసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్ అందజేయడం జరిగింది.పాఠశాల పూర్వ విద్యార్థులు శ్రొదిల వెంకన్న, కొంపెల్లి శ్రీను,జటంగి అనిల్, జేరిపోతుల సంతోష్ కుమార్ వలిశెట్టి రామరత్నం,నంద్యాల సత్యనారాయణ లు సుమారు ముప్పైవేల రూపాయల వ్యయంతో ఈ స్పోర్ట్స్ డ్రెస్సెస్ అందజేయడం జరిగింది. దాతలను పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులు జాతీయ సమైక్యతను చాటి చెప్పాలని, చక్కగా చదువుకొని పాఠశాల పేరు నిలబెట్టాలని ప్రధానోపాధ్యాయులు బత్తిని విష్ణు మూర్తి కోరారు. ఈ కార్యక్రమానికి కీలకపాత్ర పోషించిన డా. హరి కిషన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కే. సైదులు, జీ. రాజు, కే. విజయలక్ష్మి, కే. వెంకన్న, డీ. వీరాస్వామి, కే. రాములు, శ్రీదేవి, చారి, వీరయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

## ప్రజాపాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కామరెడ్డి గూడెం గ్రామంలో ఇందిరా కాంతి పథకం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు మంచి పాలన అందిస్తున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచార ఇవ్వాలని అన్నారు . ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జారీ చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన ద్యేయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూల%శీ% అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. రైతులను రారాజు చేయడమే ముఖ్యమంత్రి ద్యేయమని రైతులు ప్రజాపాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు,పిడి, డిఆర్డిఏ, వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు, ఐకెపి ప్రతినిధులు, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పారిశుద్ధ్య మహిళలకు చీరలు పంపిణీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ లోని మార్తాండ్ నగర్ స్థానిక నాయకులు పీ శ్రీనివాస్ చౌదరి, రజనీకాంత్, కట్ల, శ్రీనివాస్, బాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, చాంద్ పాషా లతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పారిశుద్ధ్య కార్మిక మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, శారద, లక్ష్మి, మధు, సంపత్, సుశీల, గౌతమ్ యాదవ్, సాయి, భరత్ పటేల్, సాయి కుమార్ చారి, సుబ్బారెడ్డి కాలనీవాసులు, కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మాదాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య %ూ%. సుధాకర్ బాబు మాట్లాడుతూ భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత, విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధమేనని అన్నారు. సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష, సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాం ఒకరని అన్నారు. భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. చేతి రాత బాగుండాలి. నిత్యం పుస్తక పఠనం చేయాలి. విద్య తోనే జ్ఞానం, ధైర్యం కలుగుతాయి. అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి విజయం సాధించగలుగుతాం. అదే మనం కలాంకి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, చంద్రశేఖర్, మంగ, రోజమ్మ, విద్యార్థిని, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విష్ణుప్రసాద్, జనార్ధన్, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపు

**చలో ఇందిరా పార్క్ కార్మిక హక్కుల మహాగర్జన కరపత్రం ఆవిష్కరణ**
**టీకేఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పడమటింటి ఏసుపాదం**



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం కొనసాగుతుందని తెలంగాణ కార్మిక సమాఖ్య (టీకేఎస్) రాష్ట్ర కార్యదర్శి, జనగామ జిల్లా ఇన్చార్జి పడమటింటి ఏసుపాదం అన్నారు. టీకేఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కలకోటి రామన్న, రాష్ట్ర అధ్యక్షురాలు చిలుముల్ల సుజాత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి ఆదేశాల మేరకు బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి చలో ఇందిరా పార్క్ కార్మికుల మహా గర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఏసుపాదం మాట్లాడుతూ నవంబర్ 27న హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే కార్మిక హక్కుల మహాగర్జన కార్యక్రమంలో కార్మిక సోదరులందరూ పాల్గొనాలన్నారు. కార్మికులంతా ఒక రోజు పనిచేయకుంటే దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం



అవుతుందని, దీనిని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణను బంగారు తెలంగాణ కావాలంటే అన్ని ప్రభుత్వ శాఖలో ఉన్న ఉద్యోగాలను వెంటనే బర్తీ చేయాలిని అప్పుడు మాత్రమే తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగం ఫలిస్తుందని, ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో తెలియపర్చి భర్తీ చేయాలని టీకేఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. కాంట్రాక్టర్, బిల్డర్స్ దగ్గర పని చేసే కూలిలకు అలాగే రోడ్లపై పండ్లు, కూరగాయలు, పూలు అమ్ముకునే చిరు వ్యాపారులను గుర్తించాలని వారికి లేబర్ కార్డు ఇప్పించి వారికి. ఈఎస్ఐ, పిఎఫ్ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఓ నా సంఘటిత – అసంఘటిత కార్మికులారా! ఒక్కటి గుర్తుంచుకోండి అడగనిది అమ్మయిన అన్నం పెట్టదు అనే భాగంగా ఈ ప్రభుత్వాలను అడగకుండా మన హక్కులను సాధించుకోలేం. కావున మన హక్కుల్ని పోరాడి సాధించుకుందామని అన్నారు. కార్మిక హక్కుల మహాగర్జన సభను అసంఘటిత, సంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీకేఎస్ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు అల్వాల వెంకన్న నాయకులు చింత యాదగిరి భాషిపాక ఐలయ్య జోగు సుదర్శన్ చింత పరశురాములు గువ్వల దావీద్ భాషిపాక కుమార్ చింత బిక్షపతి జోగు మధు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక సీమంతాలు అన్నసామూహిక సీమంతాలు, అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలమైన కుటుంబాలు ఏర్పడతాయి, తద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మించుకోవచ్చని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ విజయపురి కాలనీ, రామంతాపూర్ వార్డ్ ఆఫీస్ లో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం రజిత పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు.

అంగన్వాడీ వ్యవస్థ ద్వారా శారీరకంగా, మానసికంగా బలహీనంగా ఉన్న పిల్లలను, గర్భిణీలను, బాలింతలను శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచి తద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పరచి బలమైన భారతదేశం రూపొందించబడాలనే ఉద్దేశ్యంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ,వాజపేయి నిర్దేశించారని వెల్లడించారు. తల్లి ఆరోగ్యంగా ఉండటం లేదు అనే ఉద్దేశ్యంతో వెయ్యి రోజుల పాటు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా బిడ్డకు రెండేళ్ళ వయసు వరకూ సంరక్షించే విధంగా కార్యక్రమం రూపొందించబడింది.

పూర్వీకులు చెప్పిన విధానాలు వదిలిపెట్టి విదేశీ సంస్కృతికి అలవాటు పడి జంక్ పుడ్స్ తినడం వలన కూడా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.గర్భిణీ స్త్రీల ఆలనా పాలనా, పోషక ఆహారం అందించే భాధ్యతను పురుషులు తీసుకోవాలని సూచించారు.గర్భిణీలకు, మహిళలకు ప్రధాన సమస్యగా ఉన్న రక్తహీనతను పోగొట్టుకోడానికి ప్రకృతి అందించిన అనేక పోషక ఆహార పదార్థాలను తీసుకోవాలి తప్పించి మందులపై ఆధారపడటం శ్రేయస్కరం కాదు.శారీరక బలంతో బాటు మానసిక బలం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తుందని అన్నారు.అంగన్వాడీలు మూస విధానంలో కాకుండా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన పెంచవలసి ఉంది.వారు తీసుకోవలసిన ఆహారం గురించి ప్రభుత్వం ఇచ్చిన మెనూ గురించి అవగాహన కల్పించాల్సిన భాధ్యత అంగన్వాడీలదేనని సూచించారు.సీమంతం కార్యక్రమం ద్వారా గర్భిణీలలో ఆనందం, ఉత్సాహం నింపాలి తద్వారా వారు ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ఆలోచన చేయడం జరిగిందన్నారు.బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే బిడ్డకు పాలు ఇవ్వడం ఉత్తమ మార్గంఅని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రామంతాపూర్ వార్డ్ ఆఫీస్ లో సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉప్పల్ విజయపురి కాలనీలో స్టేట్ కోర్డినేటర్ మెర్విన్ సోహాని, అల్వాల్ సీడీపీఓ స్వాతి,సూపర్ వైజర్ వేంకట రమణ ,ఉప్పల్ పీహెచ్ సి మెడికల్ సూపర్ వైజర్ ప్రమీల కాలనీ వాసుల
రమాదేవి,రాజేశ్వరి,తల్లులు,గర్భిణిలు,ఉప్పల్ సెక్టార్ అంగన్వాడీ టీచర్లు,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ విజయ పాల్గొన్నారు.

# తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నేరేడుచర్ల యూనిట్ ఏకగ్రీవ ఎన్నిక



**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నేరేడుచర్ల యూనిట్ కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె జానీమియా, దున్న శ్యామ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . యూనిట్ అధ్యక్షులుగా జి. రాంబాబు కార్యదర్శి బి. సురేందర్ రెడ్డి కోశాధికారిగా మనోజ్ కుమార్ ఉపాధ్యక్షులుగా చందు నాయక్, చంద్రమ్మ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అన్వేష్, జాయింట్ కార్యదర్శిగా కె. గోపి, జయమ్మ పబ్లిసిటీ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు ఈసీ మెంబర్లుగా విజయ, వెంకటేశం, పి. గోపి లను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యవర్గ సమావేశం టిఎన్ జిఓ ఎస్ రాష్ట్ర నాయకులు పోటు వెంకటేశ్వరరావు, మదిపడగా సైదులు, ఎస్.కె జానీమియా,, దున్న శ్యామ్ లు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘటితంగా ఉండాలని మన హక్కుల కోసం పోరాడాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా చూడాలని తెలిపారు.

# వెహికల్ చెకింగ్ నిర్వహించిన పోచారం పోలీసులు



**పోచారం అక్టోబర్ 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం చౌరస్తా వద్ద పోచారం ఐటీ కారిడార్ ఎస్హెచ్ఓ రాజు ఆదేశానుసారం వెంకటాపూర్ చౌరస్తా వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించిన పోచారం పోలీసులు. ఎస్ఐ శివ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్ వాహనదారులు ఎల్లవేళలా బండి పేపర్లు తమ వద్ద ఫోన్లో కానీ పేపర్ రూపంలో గానీ తమ వద్ద ఉండేలా చూసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కంపల్సరిగా ధరించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన ఎండీ.మిస్బా అనారోగ్య సమస్యతో బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కి తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా గతంలో రూ.500000/-(ఐదు లక్షలు)రూపాయలు, బుధవారం రూ.300000/- (మూడు లక్షలు)రూపాయలు మంజూరు చేయించి బుధవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరంగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల జీవితాలకు అండగా నిలుస్తుందన్నారు. ఎల్ వో సి మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి సహకరించిన అనిల్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్,తాంద్ర శ్రీకాంత్ రెడ్డి, పి ఎస్ ఎన్ చౌదరి పాల్గొన్నారు.

# రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.**
**దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు.**
**మోతే మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి.**



**నమస్తే హైదరాబాద్ :**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలంలోని బుధవారం కొత్తగూడెం,మామిళ్ళగూడెంవిభలాపురం, రాంపురం, తండా,అన్నారిగూడెం, ఉర్లుగొండ, బుర్కచర్ల, అప్పన్నగూడెం, హుస్సేనబాద్, మోతె, రాఘవాపురం గ్రామలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఏపీఎం మంజుల రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, మరియు మండల అధికారులు, గ్రామ అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి


### బంద్ కు అన్ని విద్యా సంస్థలు సహకరించాలి



**మేడిపల్లి , అక్టోబర్ 15(నమస్తే హైదరాబాద్):** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని ఓయూ జేఏసీ నాయకుడు బీసీ సంక్షేమ సంఘం యువజన నేత వర్కల శివకిషోర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వర్కల శివ గౌడ్ మాట్లాడుతూ ఈ బంద్ కు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని ఆయన హెచ్చరించారు.బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని,ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని,ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


## చిల్కానగర్ ఎంపీహెస్ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత తీర్చండి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అభ్యర్థన మేరకు చిల్కానగర్ డివిజన్ లోని ఎంపీహెస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల మంచి స్ట్రెంత్ ఉన్నదని దానికి అనుగుణంగా సరిపడా టీచర్లు లేరని 2024 - 25 ఎస్ఎస్ సి ఫలితాల్లో 82 % ఉత్తీర్ణత సాధించారని, తెలుగు ఇంగ్లీష్ మీడియం కలిపి 44 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు అలేఖ్య 540 ,సౌమ్య 493 ,ప్రవీణ్ 485, సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని పాఠశాలలో విద్యార్థుల ప్రాతిపదికన టీచర్లని అందించగలిగితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిఇఓ విజయలక్ష్మి కి విన్నవించి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే డీఈవో కి ఇంగ్లీష్, ఫిజిక్స్, మరియు బయో సైన్స్ కి ఉపాధ్యాయుల కొరత ఉన్నదని వెంటనే భర్తీ చేసే ఏర్పాటు చేయమని కోరారు. సానుకూలంగా స్పందించిన డీఈవో విజయలక్ష్మి వెంటనే ఉపాధ్యాయుల భర్తీ చేసే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్



**నమస్తే హైదరాబాద్ :** ధాన్యం దిగుబడిలో తెలంగాణా ఆల్ టైం రికార్డ్ ఖరీఫ్ సీజన్ 2025-26 లో ధాన్యం, ఇతర పంటల సేకరణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్. అంబెడ్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ధాన్యం దిగుబడిలో ఆల్ టైం రికార్డ్ సృష్టించిందని, దేశంలోని 29 రాష్ట్రాలలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇంతటి దిగుబడి రాలేదని పేర్కొన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖా కార్యదర్శి సురేంద్ర మోహన్, రవాణాశాఖా కమిషనర్ రఘునందన్ రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కూడా పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్, శ్రీరామణపురం లలో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డి.ఈ. వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ , హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీమ్ రజినీకాంత్ రెడ్డి ,మేనేజర్ శ్రీవాణి ,డి.ఈ.చందన లతో కలిసి పరిశీలించారు.రామంతాపూర్ శ్రీరమణ పురం,చర్చి కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు సీసీ రోడ్లు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో శ్రీరామణపురం కాలనీ అధ్యక్షులు రాములు ,పి రాఘవేందర్,లుకాస్,సుధాకర్, జానీ,బాల ,బాబురావు ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రత్నారెడ్డి ,పూస శ్రీనివాస్ ,లుధు రెడ్డి భాస్కర్ ,సంతోష్ ,పాండు ,సురేష్ ,ఆనంద్ ,కృష్ణ ,రాజు సాయిబాబా,టీ నవీన్ కుమార్ ,జానీ జార్జ్ రాయన్న,బాలస్వామి జార్జ్, యాదయ్య, కృష్ణ, స్వామి, వెంకటరెడ్డి, లింగస్వామి, హరిప్రసాద్, రామకృష్ణ, జయపాల్ రెడ్డి, వినోద్, ఆరోగ్యమ్మ, ఇన్నాశమ్మ, మేరీ, రోజు, మేరీ, లక్ష్మి, మల్లమ్మ, అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**నమస్తే హైదరాబాద్ :** త్రిపురారం మండల కేంద్రానికి చెందిన బొల్లోజ్ నవీన్ కుమార్ చారి అనారోగ్య కారణంగా అకాల మరణం చెందడం జరిగింది విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు అభిమల్ల వెంకటేశ్వర్లు (పండు) మండల నాయకులతో కలిసి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 5000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బంకు శ్రీనివాస్ రెడ్డి అనుముల శ్రీనివాస్ రెడ్డి పిబి శ్రీనివాస్ యాదవ్ అల్లంపల్లి జానయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి (డ్రిప్పు) శ్రీను సాంబయ్య డాల్ నరసింహ సురేష్ తదితరులుకార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాల గోడలపై చిత్రాలు, రాతలు రాయించిన జి ఎన్ కె కన్స్ట్రక్షన్స్ ఓనర్స్

### అడిగిన వెంటనే పాఠశాలకి ఆర్థిక సాయం అందజేత





**దేవరుప్పుల, అక్టోబర్ 15(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలోహైదరాబాదు చెంగిచెర్లకు చెందిన జి ఎన్ కె కన్స్ట్రక్షన్స్ ఓనర్స్ నరసింహ కురుమ ,చిందం భాస్కర్ కురుమ పాఠశాల సుందరీకరణలో భాగంగా గోడలపై చిత్రాలు, రాతలు వేయించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందిస్తూ సన్మానించడం జరిగింది. అదేవిధంగా అడిగిన వెంటనే పాఠశాల కి కావలసిన చిత్రాలను వ్రాతలను వేయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ దాదాపు2500/- రూపాయలతో పాఠశాలను రంగుల మయంగా తీర్చిదిద్దినందుకు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఇందులో దాత అయినటువంటి గోరిగె నరసింహ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలు కూడా ప్రైవేటు పాఠశాలలోని పిల్లలతో సమానంగా విద్యను అభ్యసించాలని తెలిపారు, గ్రామస్తులు జి ఎన్ కె కన్స్ట్రక్షన్స్ వారు తమ గ్రామానికి చెందిన వారు కాకపోయినప్పటికీ అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, కృష్ణప్రధానోపాధ్యాయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యాభివృద్ధి -డాక్టర్ సంతోష్ రెడ్డి.

**నమస్తే హైదరాబాద్ :** విద్యార్థులు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏకాగ్రతతో మంచి చదువులు చదవడం, ఉపాధ్యాయుల బోధనలు వినడం జరుగుతుందని పట్టణంలోని తులసి హాస్పిటల్ ఎండి, ఫిజీషియన్ డాక్టర్ సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న ఎంవి ఆర్ స్కూల్లో శ్రీ రేవతి రామకృష్ణ మెమోరియల్ వాలంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తులసి హాస్పిటల్ డాక్టర్లు సంతోష్ రెడ్డి డాక్టర్ సంస్కృతిలు విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించి వివిధ అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు చికిత్సలు జరిపి మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి ఉన్నత చదువులు చదవగలుగుతారని నేటి బాలలే రేపటి పౌరులనీ వీరిపైనే దేశ భవిష్యత్తు ముందు ఉంటుందని అన్నారు. నేడు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ ఆయన మార్గంలో పయనించాలన్నారువిద్యార్థిని, విద్యార్థులకు, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు చెప్పిన మాటలు వింటూ వృద్ధి లోకి రావాలన్నారు. సెల్ ఫోన్లు వాడవద్దని. బయట పదార్థాలు తినవద్దని విద్యార్థులను కోరారు, అలాగే ఉప్పు పంచదార మైదాపిండి అసలు వాడవద్దని వాటి వలన అనారోగ్య సమస్యలు తీవ్రమైతాయన్నారు బ్యాలెన్స్ డైట్ పాటించాలని పండ్లు కూరగాయలు ఎక్కువ తినాలని స్వీట్లు అసలే తినవద్దని సూచించారు . ముందుకు నడిపించగలుగుతారన్నారు. ఈ సమావేశంలో రేవతి రామకృష్ణ మెమోరియల్ వాలంటరీ అసోసియేషన్ చైర్మన్ శేషగిరిరావు , ఎం వి ఆర్ స్కూల్స్ చైర్మన్ కొలనుపాక రవికుమార్, కరస్పాండెంట్ గీత ,పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణ్ ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# రామంతపూర్ గాంధీనగర్ మల్టీ ఫంక్షన్ హాల్ లో డ్రైనేజీ సమస్య:వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరిన పరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ డివిజన్‌లోని గాంధీనగర్ మల్టీ ఫంక్షన్ హాల్లో డ్రైనేజీ సమస్య ఇక్కడి కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఫంక్షన్ హాల్‌ను నిర్మించి దానికి సరైన అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేయలేదు. దీంతో డ్రైనేజీ సమస్యతో గాంధీ నగర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులతో చర్చించిన పరమేశ్వర్‌రెడ్డి గాంధీనగర్‌లో డ్రైనేజీ సమస్యను రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్, స్థానికులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. బుధవారం పరమేశ్వర్‌రెడ్డి గాంధీనగర్‌కు వెళ్లి డ్రైనేజీ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను పరమేశ్వర్‌రెడ్డికి వివరించారు. వెంటనే డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ డీజీఎం రజినీకాంత్ రెడ్డి, ఇతర అధికారులను పరమేశ్వర్ రెడ్డి కోరారు. సకాలంలోనే సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నట్టుగా అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మహమ్మద్ రఫీక్, గాంధీనగర్ అధ్యక్షులు మొగిలి లింగం, పబ్బు గంగాధర్, రమేష్, బిక్షపతి, సిద్ధిరాములు, అశోక్, గట్టయ్య, శంకరాచారి, నరసింహ, జాంగిర్, నరేష్, సయెద్, మొహమ్మద్, నయీమ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ,సందీప్,భాస్కర్,బుల్లెట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రీశైల క్షేత్రం ను సందర్శిస్తున్నందున సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు....

## జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్




**నమస్తే హైదరాబాద్ :** భారత ప్రధానమంత్రి తేదీ 16.10.2025 నాడు శ్రీశైల క్షేత్రం సందర్శిస్తున్నందున నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ తరుపున భక్తులకు తగు సూచనలు.శ్రీశైల పుణ్యక్షేత్రం దట్టమైన నల్లమల్ల అడవి ప్రాంతంలో కలదు భారత ప్రధానమంత్రి శ్రీశైల క్షేత్రం ను సందర్శిస్తున్నందున కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినారు.భారత ప్రధానమంత్రి శ్రీశేలక్షేత్రం సందర్శన సమయంలో భక్తులందరినీ కూడా క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే టెంపుల్ వద్దకు అనుమతించడం జరుగుతుంది.ప్రధానమంత్రి సందర్శన సందర్భంగా హైదరాబాద్ నుండి విఐపి లు కూడా శ్రీశైలం క్షేత్రం వెళ్లే అవకాశం ఉంది.అందువలన ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది శ్రీశైలం వెళ్లే భక్తులకు మనవి ఏమనగా ప్రధానమంత్రి శ్రీశైల సందర్శన అనంతరం మీ యొక్క సందర్శన ఏర్పాట్లను చేసుకోవడం మంచిది.మీకు కలిగిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము

# రైతులకు యూరియా కోసం ప్రత్యేక కార్డులు పంపిణీ





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు ప్రాథమిక సహకార సంఘంలో బుధవారం రైతులకు యూరియా పంపిణీ కోసం ప్రత్యేక కార్డులను వ్యవసాయ అధికారి శ్రీధర్, సమక్షంలో చైర్మన్ అలస కానీ జనార్ధన్, సీఈవో లక్ష్మీనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చే ప్రతి యూరియా కట్టను కార్డు పై నమోదు చేస్తామని తెలిపారు. పట్టాదారు పాస్బుక్ పై భూమి ఎంత ఉన్నదో చూసి దాని ప్రకారం కార్డుపై నమోదు చేయడం జరుగుతుంది. దాని ప్రకారమే యూరియాను ఇవ్వటం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. ఇలా చేయటం వలన యూరియా రైతులందరికీ అందించగలరని అంటున్నారు. చిలుకూరు గ్రామ రైతులకు 13, 14,15, తేదీ లలో రామాపురం రైతులకు 16,17 తేదీ లలో రామచంద్ర నగర్ 18, ఆర్లగూడెం 21, 22, దూదియా తండా 23, 24, జానకి నగర్ రైతులకు 27వ తేదీ అందజేనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీధర్, సీఈఓ లు చిలువేరు లక్ష్మీనారాయణ, పాలకవర్గం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ విభాగంలో బి.గట్టయ్యయాదవ్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**నమస్తే హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో హనుమకొండ జిల్లా ఎర్రగట్టు గుట్ట ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల డైరెక్టర్ బి.గట్టయ్య యాదవ్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు.ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప పర్యవేక్షణలో " ఈ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ఇన్ తెలంగాణ ఏ స్టడీ ఆఫ్ సెలక్ట్ డిస్టిక్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను బి. గట్టయ్యయాదవ్ సమర్పించిన పరిశోధనా గ్రంధాన్ని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బి గట్టయ్య యాదవ్ ను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, వివిధ విద్యా సంస్థల యాజమాన్యులు వారిని అభినందించారు.

# ఆరోగ్యవంతమైన మహిళ కోసం కుటుంబ సభ్యులు భాద్యత తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**నమస్తే హైదరాబాద్ :** ఆరోగ్యవంతమైన మహిళ కోసం కుటుంబ సభ్యులు భాద్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.

పోషణ మాసం లో భాగంగా సూర్యాపేట పట్టణం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మించడమే పోషణ మాసం లక్ష్యమని, అందుకు క్రింది స్థాయిలో కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు అభినందనలు తెలిపారు.గర్భిణీ ల పోషణలో ప్రతి గడపలోని అత్త, మామ, అమ్మ ,నాన్న, భర్త,పిల్లల పాత్ర , ఉంటుందని ప్రతి సమావేశంలో వీరందరినీ భాగస్వాములను చేయాలని చెప్పారు.

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ బాల్య ఆరంభ దశ సంరక్షణ, అలాగే విద్యపై దృష్టి సారించాలని, ప్రతి పిల్లవాడు వెళ్లే మొట్టమొదటి బడి అంగన్వాడి కేంద్రమేనని స్పష్టం చేశారు. పిల్లవాని అభివృద్ధికి పునాదులు వేసే అంగన్వాడి కేంద్రం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. తల్లులు, పిల్లల ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని అన్నారు.పోషకాహార లోపం లేని సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు మాట్లాడుతూ మన ఆహారపు అలవాట్లే మన ఆరోగ్యం అని ,పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుబ్బలక్ష్మి,సూపర్వైజర్లు,పోషణ అభియాన్ జిల్లా బ్లాక్ కోఆర్డినేటర్లు,అంగన్వాడి కార్యకర్తలు,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఆక్వా సాగు వివరాల నమోదు తప్పనిసరి



**నమస్తే హైదరాబాద్** ఆక్వా సాగు వివరాల నమోదు తప్పనిసరి అని మత్స్యశాఖ కమిషనర్ రామశంకరనాయక్ అన్నారు. ఆక్వా జోన్ మ్యాపింగ్ సర్వే ద్వారానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. మచిలీపట్నంలో ఎఫ్‌డీవోలు, ఏడీలు, సాగర మిత్రలతో జిల్లా స్థారు సమీక్షా సమావేశం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రామ శంకర నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5,97,690 ఎకరాల్లో ఆక్వా సాగవుతుంటే, ఇప్పటికి కేవలం 2, 40, 390 ఎకరాలు మాత్రమే ఆన్‌లైన్‌లో అయ్యాయన్నారు. వాస్తవానికి 16వ తేదీతో గడువు ముగుస్తుందని, అయితే ప్రభుత్వం మరో 15 రోజులు గడువు పొడిగిస్తుందన్నారు. గ్రామస్థాయిలో పడవల సంఖ్య, సాగు విస్తీర్ణం, ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో చెరువుల్లో సాగవుతున్న చేపల సాగు విస్తీర్ణ వివరాలను కూడా ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. పండుతున్న రొయ్యలు, చేపల వివరాలు సత్వరం నమోదు చేయాలన్నారు. అమెరికాకు రొయ్యలు, చేపల ఎగుమతులు ఆగిపోయినందున ఆక్వా రైతులు నష్టపోకుండా నూతన ప్రణాళిక రూపొందించామన్నారు. ఐరోపా ఖండంలోని దేశాలకు ఎగుమతులు పంపేందుకు యోచిస్తున్నామన్నారు. ఇందుకు గాను రైతులు పండించే రొయ్యలు గ్లోబల్ ప్రమాణాలకు తగిన వి?ధంగా పండించాలన్నారు. మత్స్య సహకార సంఘాలు ఇందుకు చొరవ చూపాలని కోరారు. ఎన్ఎఫ్‌డీపీ కింద నమోదు చేస్తే పీఎఫ్ఎంఎస్ స్కీం కింద ఇన్సూరెన్స్ కవరేజి వచ్చే అవకాశం ఉందన్నారు. క్లస్టర్ స్థాయిలో రైతులను చైతన్య పరచాలన్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ సాగయ్యే కొత్తరకం రొయ్యలను తీసుకుని వస్తున్నామన్నారు. మోడల్ హేచరీల్లో నాణ్యత గల రొయ్యల పిల్లలను పెంచి రైతులకు అందించాల్సి ఉందన్నారు. రొయ్యల పిల్లలకు వచ్చే వ్యాధులను గుర్తించేందుకు సైంటిస్టులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వివరించారు.

# పర్యావరణ ఉత్పత్తుల కార్యశాల ప్రదర్శన.



**నమస్తే హైదరాబాద్:**కేంద్ర ప్రభుత్వ భారత పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మార్గనిర్దేశం లో పనిచేస్తున్న తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్ మరియు కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్య ంలో కేఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రాంగణ ంలో స్వదేశీ ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసే పర్యావరణ ఉత్పత్తుల కార్యశాల మరియు ప్రదర్శన కార్యక్రమం జరిగింది. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్ ప్రతినిధిగా ,కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సామాజిక పర్యావరణవేత్త సురేష్ గుప్తా కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి సాధనలో పర్యావరణ పరి రక్షణ ప్రాధాన్యత అత్యంత కీలకమని, పర్యావరణ హిత స్వదేశీ ఉత్పత్తుల ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చునని తెలియజేశారు. కళా శాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మరియు అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ చందా అప్పారావు మాట్లాడుతూ విభిన్న ఆలోచన లు ఎన్ని ఉన్నప్పటికీ సుస్థిర ఆర్థిక అభివృద్ధి పర్యావం ణహిత స్వదేశీ ఉత్పత్తి విషయంలో అందరిలోనూ ఏకాభిప్రాయం సాధ్యమవుతుందని, విద్యార్థులలో దేశభక్తిని, పర్యావరణ పరిరక్షణ పరమైన ప్రగతి కాంక్షను పెంపొం దించడంలో అది మార్గ నిర్దేశం చేస్తుందని అన్నారు. విద్యార్థుల సర్వతోము కాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థిని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన ఈ కార్యక్రమం లో పలువురు పారిశుద్ధ్య కార్మికులను కూడా భాగస్వాములను చేసి శ్రమ సంస్కృతిని గౌరవించడం జరిగింది .స్థానిక డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులతో పాటు పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు కార్య శాల మరియు ప్రదర్శనశాలను సందర్శించడం జరిగింది.

# బనకచర్ల, ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకం.

**కృష్ణ ,గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోసం పోరాడుతున్నాం.**
**ఈ నెల 25 న హుజూర్నగర్ పట్టణంలో భారీ జాబ్ మేళా.**
**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి**
**నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



**నమస్తే హైదరాబాద్ :** బనకచర్ల ప్రాజెక్టు,ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో కృష్ణ -గోదావరి నది జల్లాలో తెలంగాణ వాటాకు దక్కాల్సిన వాటా కోసం సమర్ధవంతంగా ముందుకెళ్తున్నామని , కానీ ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కోదాడ పట్టణంలో స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి తో కలిసి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఖరీఫ్, రబీ సీజన్లో వరి పంట గతంలో ఎన్నడూ లేనివిధంగా పండుతున్నదని, 2025 -26 వానకాలం సీజన్లో రికార్డు స్థాయిలో భారత దేశంలోని 29 రాష్ట్రాల్లో తెలంగాణలోనే అత్యధికంగా 65 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి148.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందని, దానిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 8432 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే సేకరిస్తుందని స్పష్టం చేశారు. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం కృష్ణా జలాల పంపిణీలో నష్టపోయిందని, అప్పటి పాలకులు 811 టిఎంసి లలో 299 టీఎంసీలు తెలంగాణకు ,512 టీఎంసీలు ఆంధ్రకు లిఖిత పూర్వకంగా ఒప్పందం చేసుకున్నారని, తాము అధికారంలోకి వచ్చాక తెలంగాణ వాట. తెలంగాణకు దక్కాలని సుప్రీంకోర్టులో,కేంద్ర ప్రభుత్వం వద్ద వాదిస్తున్నామని, ఇరిగేషన్ మంత్రిగా కృష్ణా జల్లాలో తెలంగాణ రాష్ట్ర 70 శాతం వాటా దక్కాలని స్వయంగా హాజరై వాదనలు వినిపిస్తున్నానని తెలిపారు. గత పాలకులు 1.80 లక్షల కోట్లు ఇరిగేషన్ శాఖ ద్వారా ఖర్చు చేసారని, కాళేశ్వరం ప్రాజక్టును నిర్మించి నామమాత్ర ఆయకట్టు సృష్టించారని,పాలమూరు-రంగారెడ్డి,సీతారామ ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని అలాగే దేవాదుల, నెట్టెంపాడు,కల్వకుర్తి, ఎస్ ఎల్ బి సి పూర్తి చేయలేదని, తాము వచ్చాక ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును 4600 కోట్లతో పున ప్రారంభించామని, అలాగే దిండి ప్రాజెక్టుకు గత పాలకులు కనీసం నీటి వనరులు కుడా కేటాయించ లేదని మేము 1800 కోట్లతో మంజూరు చేసి టెండర్ పిలిచి పనులు నడుస్తున్నాయని తెలిపారు. గోదావరి జలాలు సూర్యాపేట జిల్లాకు తీసుకొచ్చేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సారెస్పీ పేజ్ 2 ప్రాజెక్టుకు ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి 2 గా నామకరణ చేయటం జిల్లా చరిత్రలోనే నిలిచిపోయేలా చేశారని, అలాగే గత పాలకులు బ్రాహ్మణవెళ్ళంల ప్రాజెక్టును మర్చిపోయారని, కానీ తాము వచ్చాక పనులు మొదలు పెట్టి త్వరలో ప్రారంభించనున్నామని, ఇరిగేషన్ విషయంలో ఉమ్మడి జిల్లాలో అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసేలా దృఢ సంకల్పంతో ముందుకు వెళున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లోని టిడిపి ప్రభుత్వం తో, మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వంతో, కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడి తెలంగాణకు రావాల్సిన కృష్ణ గోదావరి జలాలు హక్కులో దృఢ సంకల్పం తో ముందుకు వెళ్తున్నామని బనకచర్ల ప్రాజెక్ట ప్రతిపాదించిన మొదటి రోజు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, నేను వ్యతిరేకకంగా కేంద్ర జల సంఘం, కేంద్ర ప్రభుత్వం,సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తున్నామని ఇప్పటికే పర్యావరణ శాఖ బనక చర్ల ప్రాజెక్టుపై స్టే విధించిందని తెలిపారు. కృష్ణానది గోదావరి జలాలను అత్యధికంగా ఉపయోగించుకొని ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అత్యధిక స్థాయిలో వరి పంట పండుతుందని ఇప్పటివరకు దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వమే రైతుల నుండి 22 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు. 2025-26 వానకాలం సీజన్ కి సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల్లో పాడి క్లీనర్స్, డ్రైయర్స్, టార్పాలిన్ లు సరిపోయే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# హుజూర్నగర్ పట్టణంలో భారీ జాబ్ మేళా




**జిల్లాలోని నిరుద్యోగ యువతకు చక్కటి అవకాశం.**
**150 కంపెనీల ద్వారా 5000 యువతకు ఉద్యోగ అవకాశాలు**
**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో జాబ్ మేళా**
**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈనెల 25న హుజూర్నగర్లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కోదాడ పట్టణంలో స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి తో కలిసి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... దేశంలో నిరుద్యోగ సమస్య సమాజాన్ని ఎక్కువ గా పీడించే సమస్యగా ఉందని , దీన్ని దృష్టిలో ఉంచుకొని సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డితో కలిసి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతకు ఉద్యోగాలు కల్పించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి సింగరేణి కంపెనీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డీట్ (డి ఈ ఈ ట్- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ) సహకారంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 25న హుజూర్నగర్ పట్టణంలోని ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ (విజ్ఞాన్) లో భారీ జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని,ఈ జాబ్ మేళాకు 150 కంపెనీలు అలాగే ఉమ్మడి జిల్లాలోని పరిశ్రమలు వస్తాయని తెలిపారు. జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ను ఇది వరకే ఆవిష్కరించామని , అందులోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన నిరుద్యోగులకు సూచించారు.10వ తరగతి,ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్,ఎంబీఏ,ఎంసీఏ పూర్తయిన విద్యార్థులు అలాగే ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు బేసిక్ వివరాలు కలిగిన రెస్యూమ్ ఐదు జిరాక్స్ ప్రతులతో హాజరవ్వాలని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారికి స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్ లో ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిన్ ఏర్పాటు చేస్తున్నామని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని అందువల్ల జిల్లాలోని నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున జాబ్ మేళాకు హాజరై ఉద్యోగాలు పొందాలని ఆయన కోరారు

# పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ నరసింహ

**నమస్తే హైదరాబాద్ :** వీపనగండ్ల మండలంలోన ఎంపిపిఎస్ కొర్లకుంట, ఎంపిపిఎస్ బొల్లారం, ఎంపిపిఎస్ గాంధీనగర్ బొల్లారం మరియు జడ్పీహెచ్ఎస్ బొల్లారం పాఠశాలలను బుధవారం రోజు మండల విద్యాధికారి నరసింహ సందర్శించడం జరిగింది. జెడ్పిహెచ్ బొల్లారం పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఏ సబ్జెక్టులో అయితే వెనకబడి ఉన్నారో ఆ సబ్జెక్టు పైన ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని తేలియాచేసారు, అనంతరం ఉపాధ్యాయులకు తగు సూచనలను చేయడం జరిగింది. అనంతరం ఎం పి పి ఎస్ బొల్లారం, ఎంపీపీఎస్ గాంధీనగర్ బొల్లారం, కొర్లకుంట ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కి సంబంధించి తెలుగు, ఆంగ్లం, గణితం లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. అధేవిధంగా విద్యార్థుల యొక్క నిర్మాణాత్మక మూల్యకానం-1 నిర్మాణాత్మక మూల్యకానం-2 కి సంభందించిన ప్రశ్నపత్రాలు పరిశీలించటం జరిగింది. వాటి ఆధారంగ వెంకబడ విద్యార్థుల పై ప్రతీక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అన్నీ పఠశాలలలో విద్యార్థులను %ంబఎమ్ఘ్అజవ%-1( సంగ్రనాత్మక మూల్యకనం-1) కి సన్నాధం చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి నాగరాజు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాధిక, విష్ణు వనిత, పరుశరాముడు, బాలస్వామి, భగవంత్, రాధ, పాల్గొన్నారు.

# గవర్నర్ సందర్శనకు విస్తృత భద్రతా ఏర్పాట్లు...జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్

**నమస్తే హైదరాబాద్ :** గురువారం (16 అక్టోబర్ 2025) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్నగర్ జిల్లాకు అధికారిక పర్యటనలో భాగంగా పాలమూరు యూనివర్సిటీ నందు జరగనున్న నాలుగవ స్నాతకోత్సవ కార్యక్రమం మరియు ఐ డి ఓ సి కలెక్టర్ కార్యాలయం నందు జరుగనున్న అధికారిక కార్యక్రమాలలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా గవర్నర్ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు సమీక్షించేందుకు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఈరోజు పాలమూరు యూనివర్సిటీ నందు పర్యటన ప్రదేశాన్ని సందర్శించి అంతరం హైటెక్ ఫంక్షన్ హాల్ లొ బందోబస్తు నందు పాల్గొనే పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చారుఎస్పీ మాట్లాడుతూ ..గవర్నర్ పర్యటన ఎంతో ప్రతిష్ఠాత్మకం. అందువల్ల ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా రాకపోకలు, వాహనాల పార్కింగ్, మరియు భద్రతా కట్టుదిట్టతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలి," అని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, డి టి సి డి.ఎస్.పిగిరిబాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, మహబూబ్నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ, సి సి ఎస్ ఇన్స్పెక్టర్లు రత్నం, పరమేశ్వర్ గౌడ్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి



**నమస్తే హైదరాబాద్ :** భారతరత్న మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి మహోత్సవాన్ని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం నందు అతి సామాన్య కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం బాల్యం నుండే భౌతికశాస్త్రం పట్ల మక్కువతో అసమాన ప్రతిభాపాటవాల తో చదువుల్లో రాణించి భారత్ గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగారని, భారత రక్షణ రంగానికి తదుపరి భారత రాష్ట్రపతిగా ఎనలేని సేవలందించారని, కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏం సైదులు, రషీద్ ఖాన్, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, నాగమణి, భానుమతి, జానయ్య, ఎన్.వి, బికోజి, రామ్మూర్తి, బాలు, ఎం యాదగిరి, నగేష్, లాలు సాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**త్వరలో అక్రిడిటేషన్ పాలసీ-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నమస్తే హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు.

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

# ఘనంగా పలివేల్పుల ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం 95 వ జయంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** పలివేల్పుల ప్రాథమిక పాఠశాలలో భారత దేశ 11 వ రాష్ట్రపతిగా,మిసైల్ మాన్ గా పిలువబడే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రాదానోపాధ్యాయులు వెనిశెట్టి రవికుమార్ తెలిపారు.సుబేదారి లోని వరంగల్ ఎరువుల నియంత్రణ ప్రయోగశాలలో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న కోత్త శ్రీ ప్రియ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రపంచ విద్యార్తుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అబ్దుల్ కలాం 10 సూత్రాల ప్రతిజ్ఞ విద్యార్థులతో చేపించి వారి ఆశయం కోసం కృషి చేయాలని తెలిపారు. అబ్దుల్ కలాం జీవిత చరిత్రను ఛాయచిత్ర ప్రదర్శన ద్వారా వివరించారు.అనంతరం విద్యార్థులకు పళ్ళు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాదానోపాధ్యాయులు వెనిశెట్టి రవికుమార్, ఉపాధ్యాయులు రాయ భారపు రవీందర్,ప్రి ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ అనిత విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.



# సినిమా



## సిద్దుకి సినిమా అంటే పిచ్చి.. ఈ మూవీ చూసి టిల్లును మర్చిపోతారు.. రాశీ ఖన్నా.

సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రలలో నటిస్తున్న సినిమా తెలుసు కదా. నీరజా కోన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది చాలా స్పెషల్ ఫిలిం. నాకు కథ చాలా నచ్చింది. ఇందులో రాగానే క్యారెక్టర్ లో కనిపిస్తాను. నీరజ అద్భుతంగా రాసింది. నీరజ గారి విజన్ మీ అందరికీ నచ్చుతుంది. తన నుంచి మరిన్ని మంచి సినిమాలు రావాలని కోరుకుంటున్నాను. జ్ఞాన శేఖర్ గారు సినిమాని అద్భుతంగా విజువలైజ్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా ప్రొడ్యూసర్స్ విశ్వ గారికి కృతి గారికి థాంక్యూ. ఈ సినిమాకి వాళ్ళు బ్యాక్ బోన్. తమన్ గారు అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు రాశిఖన్నాతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. అంజలి క్యారెక్టర్ ని అద్భుతంగా పెర్ఫాం చేసింది. సిద్దు గారి జర్నీ ఇన్స్పిరేషన్. తను వండర్ఫుల్ కోస్టర్. తనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. అక్టోబర్ 17న సినిమా థియేటర్స్ లో చూడండి తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది. హీరోయిన్ రాశి ఖన్నా మాట్లాడుతూ%ౌ% తెలుసు కదా నా మనసుకు చాలా దగ్గర సినిమా. చాలా కష్టపడ్డాం. ఇంత అద్భుతమైన క్యారెక్టర్ చేసిన రాసినందుకు నీరజాకి థాంక్యూ. జ్ఞాన్ శేఖర్ గారు ప్రతి ఫ్రేమ్ ని ఒక పెయింటింగ్ లాగా తీశారు. తమన్ గారు హిట్ ఆల్బమ్ ఇచ్చారు. సిద్దు హర్ష శ్రీనిధి నన్ను అందరిని ఒక కొత్త కోణంలో చూస్తారు. శ్రీనిధి చాలా కష్టపడింది. తన బ్యూటిఫుల్ సోల్. తనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. సిద్దుకి సినిమా అంటే పిచ్చి. అంత ఫ్యాషన్ ఉన్న కోస్టార్ ని నేను ఎప్పుడు చూడలేదు. ఈ సినిమా చూసిన తర్వాత మీరు టిల్లును కూడా మర్చిపోతారు. అక్టోబర్ 17న తప్పకుండా ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ.. విశ్వ గారికి కృతికి థాంక్యూ సో మచ్ ఫస్ట్ టైం డైరెక్టర్ కి వాళ్ళు ఇచ్చిన సపోర్టు మర్చిపోలేను ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం మా నిర్మాతలే సిద్దు లేకుండా ఈ సినిమా ఉండేది కాదు ఈ సినిమాకి తను బ్యాక్ బోన్ నిధి రాశికి థాంక్యూ వాళ్ళిద్దరూ ఈ ప్రాజెక్టుకి రావడం అదృష్టంగా భావిస్తున్నాను ఈ ముగ్గురు సినిమాకి పిల్లర్స్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు హర్ష క్యారెక్టర్ మీ అందరిని అలరిస్తుంది జ్ఞాన శేఖర్ గారు అద్భుతంగా విజువల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమన్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ అసెట్ రెండు పాటలు పెద్ద హిట్ అయ్యాయి బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఉంటుంది మేం తీసిన సినిమాని మాకు కొత్తగా చూపించింది ఎడిటర్ నవీన్ ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.






## ఈ కాంబినేషన్ మీకూ ఇష్టమా? ఐతే మీకు యమలోకానికి టికెట్ కన్ఫార్మ్

నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ టీ తాగే అలవాటు ఉంది. నిద్ర లేచింది మొదలు రోజు మొత్తంలో కప్పుల కొద్దీ టీ లాగించేస్తుంటారు. మరికొంత మందికి టీతో పాటు సిగరెట్లు కాల్చడం అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది క్రమంగా శరీరాన్ని లోపలి నుంచి క్షీణింపజేస్తుంది. ముఖ్యంగా కార్పొరేట్ కల్చర్‌లో టీ తాగుతూ సిగరెట్లు కాల్చడం ఒక ట్రెండ్‌గా మారింది. కొందరు దీనిని స్టేటస్ సింబల్‌గా కూడా భావిస్తుంటారు. బ్రేక్ టైంలో చాలా మంది ఒత్తిడిని తగ్గించడానికి సిగరెట్లు తాగుతూ, టీ లేదా కాఫీ తాగడం చాలా సందర్భాల్లో మీరూ చూసే ఉంటారు.

అయితే, ఈ అలవాటు గురించి నిపుణులు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. టీలోని కెఫిన్, సిగరెట్లలోని నికోటిన్ ఉంటుంది. ఈ రెండింటి కలయిక శరీరానికి చాలా హానికరం. ఇది క్రమంగా మీ ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని నిపుణులు అంటున్నారు. ధూమపానం ఊపిరితిత్తులకు ప్రమాదకరం. కానీ టీ లేదా కాఫీ వంటి కెఫిన్ కలిగిన పానీయాలతో ధూమపానం చేసినప్పుడు ఈ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నికోటిన్, కెఫిన్ కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోకి నికోటిన్ శోషణను గణనీయంగా పెంచుతుంది. ఇది శరీరానికి ఎక్కువ హాని కలిగిస్తుంది. ఈ కలయిక హృదయ స్పందన రేటును పెంచుతుంది. ఇది రక్తపోటును కూడా పెంచుతుంది.

దీనివల్ల కార్డియాక్ అరిథ్మియా, గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా హానికరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం టీ తాగుతూ సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులలో ఆక్సీకరణ ప్రక్రియలు పెరుగుతాయి. ఇది రెట్టింపు నష్టాన్ని కలిగిస్తుంది. టీ, సిగరెట్లు కలిపి తాగే అలవాటు ఉన్నవారికి కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వారికి ఒత్తిడి, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. టీ-సిగరెట్లు అన్నవాహిక క్యాన్సర్ ప్రమాదాన్ని 30 శాతం వరకు పెంచుతాయి.

టీలో యాంటీఆక్సిడెంట్లు అనే ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. అయితే ధూమపానం చేస్తున్నప్పుడు టీ తాగడం వల్ల ఈ పోషకాలు నాశనమవుతాయి. కాబట్టి టీ, సిగరెట్ల హానికరమైన అలవాటును వెంటనే మార్చుకోవడం అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ అలవాటును క్రమంగా మానేయడానికి ప్రయత్నించాలి. ముందుగా మీరు తాగే టీ లేదా కాఫీ మొత్తాన్ని క్రమంగా తగ్గించి, ఆపై పూర్తిగా మానేయాలి. ఆ తర్వాత క్రమంగా ధూమపానం మానేయడం ప్రారంభించాలి. ఉదాహరణకు మీరు రోజుకు ఐదు నుంచి ఏడు సిగరెట్లు తాగితే దానిని క్రమంగా తగ్గించాలి. ధూమపానం చేసేవారి సహవాసాన్ని నివారించడం ఈ అలవాటును మానుకోవడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. శరీర అలసట, ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగించే టీ, సిగరెట్ల కలయిక మీ ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇప్పుడే ఈ అలవాటు మానేయడం మంచిది.



## తుప్పల్లో ఉందని చీప్‌గా చూడొద్దు.

మూత్రపిండాల్లో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్యకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరగడం. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం కూడా పెరుగుతుంది. అందువల్ల, యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. మందులతో పాటు, మీరు కొన్ని ఆయుర్వేద మూలికలతో అలాగే.. మీ ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించవచ్చంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

అలాంటి ఆయుర్వేద మూలికలలో తిప్ప తీగ ఒకటి.. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తిప్పతీగను ఆయుర్వేద మందుల్లో కూడా విరివిగా వాడతారు.. మీరు యూరిక్ యాసిడ్ సమస్యతో పోరాడుతుంటే తిప్పతీగ ఆకులు, వేర్లు ప్రయోజనకరంగా ఉంటుంది. గిలోయ్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ అంశాలు పుష్కలంగా కనిపిస్తాయి. ఇది యూరిక్ యాసిడ్ లక్షణాలను తగ్గిస్తుంది.

తిప్పతీగను రోజూ వాడటం ప్రయోజనకరంగా ఉంటుంది. తిప్పతీగ తాజా ఆకులు, కాండం కోసి బాగా ఎండబెట్టి పొడిగా రుబ్బుకోవాలి. 1 గ్లాసు నీరు, కొంచెం పొడిని ఒక గిన్నెలో వేసి సగం అయ్యే వరకు మరిగించాలి. తరువాత దానిని వడకట్టి త్రాగాలి. ఇది క్యాన్సర్, మధుమేహాన్ని కూడా నివారిస్తుంది.

ఎన్నో సమస్యలకు తిప్పతీగ రామబాణం..

తిప్పతీగలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, మధుమేహం, గుండె జబ్బులను నియంత్రించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## ప్లేయింగ్ 11 నుంచి రోహిత్, కోహ్లీ ఔట్.. తొలి వన్డేకు ముందే షాకింగ్ అప్డేట్..

ప్రస్తుత కాలంలో ఆస్ట్రేలియా బౌలర్లను ఎక్కువగా ఓడించింది విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే. స్వదేశంలో అయినా, ఆస్ట్రేలియా గడ్డపై అయినా, ఈ ఇద్దరు బ్యాటర్స్ అవకాశం దొరికినప్పుడల్లా కంగారూ బౌలర్లను చిత్తుగా ఓడించారు. కానీ, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అలా నమ్మలేదేమో. దీంతో అతను రోహిత్ లేదా విరాట్ కోహ్లీ లేని ఇండియా-ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. ఆశ్చర్యకరంగా, పాట్ కమ్మిన్స్ ఈ జట్టులో బుమ్రాను కూడా చేర్చుకోలేదు. అతను ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు కూడా అవకాశం ఇవ్వలేదు. కమ్మిన్స్ తన ఆల్ టైమ్ ఇండియా-ఆస్ట్రేలియా కంబైన్డ్ ప్లేయింగ్ %శ×%ను స్టార్ స్పోర్ట్స్‌తో పంచుకున్నాడు. ఇందులో ఎనిమిది మంది ఆస్ట్రేలియన్లు, ముగ్గురు భారతీయ రిటైర్డ్ ఆటగాళ్ళు ఉన్నారు. పాట్ కమ్మిన్స్ తన ప్లేయింగ్ %శ×%లో ఓపెనర్లుగా డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్‌లను చేర్చుకున్నాడు. బ్యాటింగ్ క్రమంలో వారి తర్వాత రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్ ఉన్నారు. కమ్మిన్స్ భారత జట్టు నుంచి ధోని, జహీర్ ఖాన్ ఇద్దరినీ ఎంపిక చేసుకున్నాడు. అతను షేన్ వార్న్, బ్రెట్ లీ, గ్లెన్ మెక్‌గ్రాత్ వంటి బౌలర్లను తన జట్టులో చేర్చుకున్నాడు.డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్, ఎంఎస్ ధోని, షేన్ వార్న్, బ్రెట్ లీ, జహీర్ ఖాన్, గ్లెన్ మెక్‌గ్రాత్.విరాట్ %-% రోహిత్‌పై కన్ను..

పాట్ కమ్మిన్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చకపోయినా, విరాట్, రోహిత్ వంటి ఆటగాళ్ళు ఆస్ట్రేలియాలో తమ ప్రతిభను చూపించబోతున్నారని అతను అంగీకరించాడు. ఆస్ట్రేలియా సిరీస్‌లో వారు ఆడటం ఇదే చివరిసారి కావచ్చు. కాబట్టి ఈ సిరీస్ చాలా ప్రత్యేకమైనదిగా నిరూపితమైంది. విరాట్, రోహిత్ ఇద్దరూ ఆస్ట్రేలియాలో బలమైన రికార్డును కలిగి ఉన్నారు. ఆస్ట్రేలియాలో సగటున 50 కంటే ఎక్కువ పరుగులు చేశారు. మరి ఈసారి ఏం జరుగుతుందో చూడాలి.




## 3 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు.. కట్‌చేస్తే.. నంబర్ 1తో గిల్ ప్లేస్‌కే ఎసరెట్టేశాడుగా..

క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. ఇటీవల ముగిసిన బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అతని అద్భుతమైన ప్రదర్శనతో ఐసీసీ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఏకంగా 11 వికెట్లు పడగొట్టి, రెండో వన్డేలో 5 వికెట్ల ప్రదర్శన చేసి అఫ్గానిస్థాన్ జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు.వన్డే నంబర్ 1 బౌలర్‌గా రషీద్.. బంగ్లాదేశ్‌పై రషీద్ ఖాన్ చూపించిన స్పిన్ మాయాజాలం కారణంగానే అతను మరోసారి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నారు.

మూడు వన్డేల సిరీస్‌లో రషీద్ మొత్తం 11 వికెట్లు తీశాడు. ఇది అతని అసాధారణ ఫామ్‌కు నిదర్శనం. అలాగే, రెండో వన్డేలో కేవలం 25 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం అతని కెరీర్‌లో మరో ఫైవ్ వికెట్ హాల్‌గా నమోదైంది.

ఇటీవల వన్డేల్లో 200 వికెట్లు పూర్తి చేసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా కూడా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించారు. అంతేకాకుండా, వన్డేలు, టీ20లలో కలిపి 200o వికెట్లు, 150o వికెట్లు తీసిన ఏకైక ఆసియా బౌలర్‌గా కూడా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు.

శుభ్‌మన్ గిల్‌పై పెరిగిన ముప్పు..!

రషీద్ ఖాన్ నంబర్ 1 బౌలర్‌గా తిరిగి రావడంతో, ప్రస్తుతం వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నెం. 1 స్థానంలో ఉన్న టీమ్ ఇండియా యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు పోటీ మరింత పెరిగింది.

ఐసీసీ ర్యాంకింగ్స్ తాజా పరిస్థితి..

శుభ్‌మన్ గిల్: ప్రస్తుతం వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

రషీద్ ఖాన్: వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నారు.

రషీద్ ఖాన్ తన బౌలింగ్‌తో అద్భుతాలు సృష్టిస్తుండగా, అదే సిరీస్‌లో అఫ్గాన్ బ్యాటర్ ఇబ్రహీం జాద్రాన్ బ్యాటింగ్‌లో అదరగొట్టి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 8 స్థానాలు మెరుగుపరుచుకుని ఏకంగా రెండో ర్యాంకుకు చేరుకోవడం విశేషం.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..